
సాక్షి గుంటూరు

మంగళవారం । 29 । ఆగస్టు । 2023




సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద సోమవారం 4,513 క్యూసెక్కులు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 1,965 క్యూసెక్కులు వదిలారు.



'బెదురులంక' టీమ్ సందడి

పాత గుంటూరు: హీరో కార్తికేయ నటించిన బెదురులంక 2012 చిత్ర యూనిట్ సోమవారం గుంటూరు నాజ్ థియేటర్‌లో సందడి చేసింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 522.20 అడుగుల వద్ద ఉంది. ఎస్‌ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

8న జెడ్పీ సర్వసభ్య సమావేశం

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 8న జరగనుంది. గతనెల 19న గ్రామ పంచాయతీ ఉప ఎన్నికల వల్ల వాయిదా పడిన సమావేశాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అధ్యక్షతన సెప్టెంబర్ 8న మధ్యాహ్నం 2 గంటలకు జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ మేరకు జెడ్పీ సీఈఓ జె.మోహన్‌రావు సోమవారం షెడ్యూల్ విడుదల చేశారు. అలాగే గతంలో వాయిదా పడిన జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలను సెప్టెంబర్ 8న ఉదయం 10 గంటలకు గుంటూరులోని జెడ్పీ కార్యాలయంలో నిర్వహించేందుకు సీఈఓ జె.మోహన్‌రావు ఉత్తర్వులు విడుదల చేశారు. ఏడుస్థాయీ సంఘాలు జెడ్పీలో భేటీ కానున్నాయి. వీటిలో ప్రణాళిక-ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, విద్య-వైద్యం, అభివృద్ధి పనులకు సంబంధించిన 1, 2, 4, 7వ స్థాయీ సంఘ సమావేశాలు జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరగనున్నాయి. వ్యవసాయంపై 3వ స్థాయి సంఘ సమావేశానికి జెడ్పీ వైస్ చైర్మన్ శొంటిరెడ్డి నర్సిరెడ్డి, స్త్రీ, శిశు సంక్షేమంపై 5వ స్థాయీ సంఘానికి తెనాలి జెడ్పీటీసీ పిల్లి ఉమా ప్రణతి, సాంఘిక సంక్షేమంపై 6వ స్థాయీ సంఘ సమావేశానికి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బత్తుల అనురాధ అధ్యక్షత వహించనున్నారు.

వాయిదా పడిన ఎస్‌ఐ అభ్యర్థుల పరీక్ష వచ్చేనెల 19న

నగరంపాలెం: గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం నిర్వహించాల్సిన ఎస్‌ఐ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలను వర్షం కారణంగా ఒక్క రోజు వాయిదా వేసినట్లు గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న నిర్వహించాల్సిన పరీక్ష సెప్టెంబర్ 19న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు గమనించాలని కోరారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్ యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3,000, గరిష్ట ధర రూ.5,000, మోడల్ ధర రూ.3,800 వరకు పలికింది.

ఘనకీర్తి జిఖేల్

- మెరిసిన క్రీడారత్నాలెన్నో..
- అంతర్జాతీయ స్థాయిలో సత్తా
- ఆటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం
- వసతుల కల్పనకు కృషి
- ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రోత్సాహం
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం



గుంటూరులో హాకీ సాధన చేస్తున్న చిన్నారులు

గుంటూరు వెస్ట్: ఉమ్మడి గుంటూరు జిల్లా ఉద్దండులైన క్రీడాకారులకు పెట్టింది పేరు. ఈ నేలపై పుట్టిన ఎందరో క్రీడా వినీలాకాశంలో ప్రకాశించారు. జిల్లా కీర్తిపతాకను జాతీయ, అంతర్జాతీయ యవనికపై రెపరెపలాడించారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

అంతర్జాతీయ స్థాయిలో సత్తా

జిల్లాకు చెందిన కిడాంబి శ్రీకాంత్ బ్యాడ్మింటన్‌లో అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటారు. ప్రపంచ మాజీ నంబర్ వన్ షట్లర్‌గా కీర్తిగడించారు. ద్రోణవల్లి హారిక చదరంగంలో జిల్లా కీర్తి పతాకను ఎగరేశారు. ఉమెన్ గ్రాండ్ మాస్టర్‌గా రాణించారు. రమణారావు వాలీబాల్ క్రీడలో అసమాన ప్రతిభ కనబరిచారు. కోచ్‌గానూ రాణించారు. ఈయన ద్రోణాచార్య, అర్జున అవార్డులను కైవసం చేసుకున్నారు. సత్తి గీత డబుల్ ఒలింపియన్‌గా గుర్తింపు పొందారు. ధ్యాన్‌చంద్ అవార్డును అందుకున్నారు. ఎంఎస్‌కే ప్రసాద్ అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించడమే కాకుండా బీసీసీఐ చీఫ్ సెలెక్టర్‌గానూ పనిచేశారు. నిశ్శంకరరావు రవికుమార్ అంతర్జాతీయ బాడీ బిల్డర్‌గా రాణిస్తున్నారు.

ఆటల ప్రగతికి ప్రభుత్వ కృషి

పిల్లలకు పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. మనబడి నాడు-నేడు పథకంలో భాగంగా పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా చక్కని క్రీడా మైదానాలూ సమకూర్చింది. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన క్రీడా రంగానికి జవసత్వాలు నింపుతోంది. గ్రామ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహిస్తోంది. దీనిలో భాగంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి బంగారు పతకం సాధిస్తే రూ.5 లక్షలు, రజతం సాధిస్తే రూ.4 లక్షలు, కాంస్యం సాధిస్తే రూ.3 లక్షలు అందజేస్తోంది. అంతే కాకుండా జాతీయ స్థాయిలో సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ లెవెల్స్‌లో ప్రతిభచూపిన వారికీ రూ.50 వేల నుంచి రూ.లక్షా 25 వేల వరకు ప్రోత్సాహకాలు అందిస్తోంది.

ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి

శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి కృషితో ఎన్టీఆర్ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తుండడంతో పాటు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా అక్టోబర్ 2 నుంచి గ్రామ సచివాలయం స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడంతో పాటు భారీ నగదు బహుమతులతోనూ, క్రీడా కిట్లతోనూ ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ప్రతిభావంతులను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది.

ధ్యాన్‌చంద్ జయంతినే క్రీడాదినోత్సవం

ధ్యాన్‌చంద్ ప్రఖ్యాత హాకీ క్రీడాకారులు. ఈయన జయంతినే జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఆగస్టు 29, 1905లో అలహాబాద్‌లో జన్మించిన ధ్యాన్‌చంద్ 1928, 1932, 1936లలో ఒలింపిక్స్‌లో భారత జట్టు బంగారు పతకాలు సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ఈయన ఆట తీరుకు జర్మనీ నియంత హిట్లర్ కూడా ముగ్ధులయ్యారని చెబుతారు. ధ్యాన్‌చంద్‌ను 1956లో భారత ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారంతో సత్కరించింది.

పాఠశాల స్థాయి నుంచి రావాలి



పాఠశాల స్థాయి నుంచే క్రీడాకారులు రావాలి. ఆ దిశగా కృషి జరగాలి. గుంటూరులో హాకీ ఆటకు సరైన మైదానం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలి. రెండెకరాలు ఉంటే మంచి మైదానం ఏర్పాటు చేసుకోవచ్చు. తాత్కాలికంగా ఇచ్చినా మేం బాగు చేసుకుంటాం. గతంలో కంటే ఈ ప్రభుత్వం వచ్చాక క్రీడాకారులకు ప్రోత్సాహకాలు బాగున్నాయి. ధ్యాన్‌చంద్ జీవితాన్ని పాఠ్యాంశంగా పెడితే బాగుంటుంది.

– హర్షవర్ధన్, అంతర్జాతీయ రిఫరీ. హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి

ప్రోత్సాహం ఉంటే మరింత రాణింపు



క్రీడాకారులు ప్రోత్సాహం ఉంటే మరింతగా రాణిస్తారు. ప్రభుత్వమే కాదు.. పారిశ్రామికవేత్తలూ క్రీడాకారుల కోసం చేతనైన కృషి చేయాలి. ఉత్తమ వసతులు సమకూర్చాలి. కోచ్‌లను నియమించి జీతభత్యాలు అందించాలి.

– సత్తి గీత, డబుల్ ఒలింపియన్, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత

ప్రభుత్వ ప్రోత్సాహం భేష్



క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది. నేను మిస్టర్ ఏషియా తదితర అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించా. మిస్టర్ ఒలింపియా కోసం సాధన చేస్తున్నాను. ఇటీవల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశా. ఆయన రూ.10 లక్షల స్పాన్సర్‌షిప్ ఇప్పించారు. కరోనా వల్ల చాలాకాలం క్రీడా సాధన, పోటీలకు అవకాశం లేకుండా పోయింది.

– నిశ్శంకరరావు రవికుమార్, అంతర్జాతీయ బాడీబిల్డర్



నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గిరి, డీసీసీబీ చైర్మన్ రాము తదితరులు

బంగారు భవితకు విద్యాదీవెన

- అట్టహాసంగా విద్యాదీవెన నగదు జమ
- 33,857 మంది విద్యార్థులకు ప్రయోజనం
- రూ.28.20 కోట్ల మేర లబ్ధి

గుంటూరు వెస్ట్: యువత బంగారు భవిష్యత్తుకు విద్య పునాది అని భావించిన రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లా నగరి నుంచి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యా దీవెన నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నేరుగా బటన్ నొక్కి జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు వర్చువల్ విధానంలో వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ పథకం ద్వారా 33,857 మంది విద్యార్థులకు సంబంధించి 30,610 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.28.20 కోట్లు జమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం చేస్తున్న కృషి దేశానికే ఆదర్శమని పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే గిరిధర్, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర చైర్మన్ మందపాటి శేషగిరి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, వృద్ధులు, వికలాంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, నెడ్‌క్యాప్ డైరెక్టర్ చిన్నపరెడ్డి, టూరిజం డైరెక్టర్ పఠాన్ జమీరా బేగం, నాయకులు షేక్ గులాం రసూల్, పఠాన్ షైదా ఖాన్ లబ్ధిదారులకు నమూనా చెక్కు అందించారు.

భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే

జాయింట్ కలెక్టర్ రాజకుమారి



స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ రాజకుమారి

గుంటూరు వెస్ట్: భూ సమస్యలు, వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ అనేక ఫిర్యాదులు, అర్జీలు భూములకు సంబంధించే వస్తున్నాయని పేర్కొన్నారు. వీటి పరిష్కారం కోసం ఇటీవల ప్రభుత్వం అనేక జీఓలు విడుదల చేసిందన్నారు. భూ హక్కు, భూరక్ష రీ సర్వేలో భాగంగా ఈ వివాదాలన్నీ పరిష్కారమవుతాయని వివరించారు. స్పందన అర్జీల్లో పారదర్శకత ఉండాలని చెప్పారు. కొందరు పరిష్కారం కాని అంశాలతో పదే పదే వస్తున్నారని పేర్కొన్నారు. సిబ్బంది విలువైన సమయాన్ని వృథా చేయొద్దని కోరారు. అనంతరం వచ్చిన 180 అర్జీలను జేసీ, డీఆర్వో చంద్రశేఖరరావు, డెప్యూటీ కలెక్టర్ సుజాత, జిల్లా అధికారులు పరిశీలించారు.



ఎస్పీకి సమస్యలు ఏకరువు

- బారులు తీరిన అర్జీదారులు
- సత్వరమే ఫిర్యాదులు పరిష్కరించాలంటూ ఆదేశం



వృద్ధుడి సమస్య అలకిస్తున్న జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, పక్కన ఏఎస్పీ శ్రీనివాసరావు

నగరంపాలెం: ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురు మోసగించినట్లు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బులు అడిగితే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని వాపోయారు. నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని స్పందన హాల్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక- స్పందన (గ్రీవెన్స్) జరిగింది. అర్జీదారుల నుంచి జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హాఫీజ్ అర్జీలు స్వీకరించారు. బాధితుల మొర అలకించారు. అక్కడికక్కడే సబ్ డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల పోలీస్ అధికారులతో మొబైల్‌ఫోన్‌లో మాట్లాడి, బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. నిర్ణీత వేళల్లో అర్జీదారుల అర్జీలను చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఏఎస్పీ (క్రైం) ఎ.శ్రీనివాసరావు, డీఎస్పీలు ఉమామహేశ్వరరెడ్డి (గుంటూరు పశ్చిమ), కేసీహెచ్.రామారావు (దిశ) అర్జీలు స్వీకరించారు.

టెలిగ్రామ్‌లో పరిచయమై..

ప్రైవేటు సంస్థలో పనిచేస్తుండగా టెలిగ్రామ్‌లో ఒకరు పరిచయమయ్యారు. జాబ్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నట్లు అతను బదులిచ్చాడు. రూ.2 లక్షలు చెల్లిస్తే, రూ.8 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అనంతరం మరో ఇద్దర్ని పరిచయం చేసి, పార్టనర్స్ అని తెలిపారు. హైదరాబాద్‌లో తమకు కంపెనీ ఉందని తెలపగా, నిజమేనని అనుకున్నాం. ఈ క్రమంలో నా స్నేహితులను అక్కడ చేర్పించగా, నిర్వాహకులకు రూ.3.40 లక్షలు చెల్లించా. అయితే స్నేహితుల ఉద్యోగాలకు జీతాల్లేవు. దీంతో ఉద్యోగాలు బోగస్ తేలింది. సహచర స్నేహితులు నన్ను డబ్బులు అడుగుతున్నారు. డబ్బుల విషయమై నిర్వాహకులను అడిగితే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు.

–పి.శ్రావణిసంధ్య, కుమ్మరి బజార్, పాతగుంటూరు.

వేరే వాళ్లకు విక్రయించారు..

గుంటూరు రూరల్ పరిధిలోని లాల్‌పురంకు చెందిన ముగ్గురు పరిచయమయ్యారు. ఆ ముగ్గురి వద్ద ఇటీవల పల్నాడు జిల్లా నూజెండ్ల పెద్దవరం గ్రామ సమీపాన 120 ఎకరాలను తమకు అగ్రిమెంట్ చేశారు. ఈ క్రమంలో తమ నుంచి వద్ద రూ.4.12 కోట్లు తీసుకున్నారు. అయితే తమకు రిజిస్ట్రేషన్ చేయకుండా వేరే వాళ్లకు విక్రయించారు. గతంలో చెల్లించిన డబ్బులు అడిగితే మాపై కత్తులతో హత్యాయత్నం పాల్పడ్డారు. న్యాయం చేయాలి.

–ఎ.సుధీర్‌కుమార్, గోరంట్ల.

కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలని

ఎస్‌సీ కార్పొరేషన్‌లో (2021) ఉద్యోగ విరమణ పొందాను. ఉద్యోగం చేసే క్రమంలో ఓ వ్యక్తి పరిచయమయ్యారు. అతను మరోకర్ని పరిచయం చేసి, కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తారని నమ్మబలికారు. దీంతో తనతోపాటు మరో ఇద్దరు స్నేహితులం కలిశాం. తమ ముగ్గురం కలిసి పిల్లల ఉద్యోగాలు కోసం వారు పంపించిన బ్యాంక్ ఖాతాలకు రూ.30 లక్షలు చెల్లించాం. డబ్బులు చెల్లింపుల రశీదులున్నాయి. అయితే ఇప్పటి వరకు ఉద్యోగాలు ఇప్పించలేదు. ఉద్యోగాలు విషయమై అడిగితే తమపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అమర్యాదగా సంబోధిస్తున్నారు. న్యాయం చేయగలరు.

– పి.చిన కోటేశ్వరరావు, శ్రీనివాసరావుపేట.

కారులో వస్తుండగా..

ఈనెల 8న కారులో సంగడిగుంట వైపు వస్తుండగా, కొందరు యువకులు కారుని అడ్డగించారు. తమ పట్ల అమర్యాదగా మాట్లాడారు. తనపై, కుమారునిపై దాడికి యత్నించారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన లేదు. తమపైనే ఫిర్యాదు చేశారు. న్యాయం చేయగలరు.

–కె.నెహెమ్యా, సంగడిగుంట

ఆటంకాలు అధిగమించి.. పీహెచ్‌డీ సాధించి..

'గమ్యం సాధించాలనుకునే వ్యక్తి అలుపెరగడు. విజయం సాధించాలనుకునే వ్యక్తి నిరాశ చెందడు'. అలాగే ప్రతి సమస్యకు ఒక పరిష్కారం / ప్రతి నీడకు ఒక వెలుగు / ప్రతి బాధకు ఓ ఓదార్పు ఉంటుంది / కాకపోతే విశ్వాసం కోల్పోకుండా మనవంతు ప్రయత్నం చేయాలి' అని పెద్దల మాట. ఈ మాటలు చక్కగా అన్వయమవుతాయి పెదరావూరుకు చెందిన ఈపూరి షీల విషయంలో. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో చదువును కొనసాగించింది. తట్టుకోలేని కష్టాలు తారసపడ్డా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనుకున్న పీహెచ్‌డీని సాధించింది. 'పాండిత్యం ఉన్నవాడు శిఖరాన్ని చేరతాడు/వ్యక్తిత్వం ఉన్నవాడు శిఖరం మీద చిరస్థాయిగా నిలుస్తాడు' అని చెప్పినట్లుగా ఆమె ప్రస్థానం అభినందనీయం. ఆమె చేరిన శిఖరం గురించి అందిస్తున్న కథనం.

- పేదరికం, పెళ్లితో ఆగిన చదువు!
- ఆటో డ్రైవర్ భర్త ప్రోత్సాహం!
- స్వయంప్రతిభ, లభించిన అవకాశాలతో డాక్టరేట్ సాధించిన వివాహిత
- నేడు ఏఎన్‌యూ స్నాతకోత్సవంలో డాక్టరేట్ స్వీకరిస్తున్న సందర్భంగా...



ఈపూరి షీల

తెనాలి: తనకు చదువుల దాహం... సహకరించని ఆర్థిక పరిస్థితులు.. పెళ్లితో డిగ్రీ ఫస్టియర్‌లోనే చదువుకు బ్రేక్ పడింది. ఆటోడ్రైవర్ భర్త భరోసాతో చదువు ఆరంభించినా అదే సమస్యపై మళ్లీ అవాంతరం. అయినా నిరాశతో కుంగిపోలేదు. ఇద్దరి బిడ్డల ఆలనపాలనా చూస్తునే అందివచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ, ఏదొక ఉద్యోగం చేస్తూ డిగ్రీ, పీజీనే కాదు.. ఏకంగా పీహెచ్‌డీ సాధించింది. అధ్యాపకురాలిగా పనిచేస్తూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మంగళవారం జరగనున్న 40వ స్నాతకోత్సవంలో డాక్టరేట్‌ను స్వీకరించనుంది.

ఆ మహిళ విజయప్రస్థానమిది.

ఆ చదువుల తల్లి పేరు ఈపూరి షీల. తెనాలి రూరల్ మండల గ్రామం పెదరావూరు. చిన్నతనంలోనే తల్లి మరణించారు. గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదివింది. తెనాలిలో ఇంటర్ తర్వాత జేఎంజే మహిళా కాలేజీలో బీకాం మొదటి సంవత్సరం చదువుతుండగా, 2003లో ఆటోడ్రైవర్ రావూరి కరుణాకర్‌తో పెద్దలు వివాహం చేశారు. చదువుకుంటానని అడిగిన భార్య కోరికను మన్నించిన భర్త ప్రోత్సహించాడు. రెండేళ్లు చదివాక ఫైనలియర్‌లో మళ్లీ ఆర్థిక ఇబ్బందులు సహకరించ లేదు. ఉపాధికోసం 2004లో అక్షరదీప్తి పథకంలో ప్రేరక్‌గా చేరారు. అయినా చదువు' కొన'లేకపోయారు.



భర్త కరుణాకర్‌తో..

2008లో ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోకి తెచ్చిన కంప్యూటర్ శిక్షణలో చేరి, పీజీడీసీఏ చేశారు. డేటా ఎంట్రీ ఆపరేటరు ఉద్యోగం కోసం ప్రయత్నిస్తే, డిగ్రీ అర్హత లేకపోవటంతో వెనుదిరగాల్సి వచ్చింది. అర్థం చేసుకున్న భర్త, పిల్లలతోపాటు భార్యనూ చదివించారు. ఫలితంగా 2009లో డిగ్రీ ఫైనలియర్ పూర్తిచేశారు షీల. తెనాలిలో గుప్తా కాలేజీలో కామర్స్‌లో పీజీ చేశారు. ఎయిడెడ్ కాలేజీలో లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేస్తే, పీహెచ్‌డీ తప్పనిసరిగా చెప్పటంతో పీజీ చేసిన కాలేజీలోనే అధ్యాపకురాలిగా పనిచేయసాగారు. 2014లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఏఎన్‌యూఆర్‌సెట్ నోటిఫికేషన్ వచ్చింది. భర్త కరుణాకర్ ప్రోత్సాహంతో దరఖాస్తు చేసింది. యూనివర్సిటీలో డాక్టర్ ఎస్.రత్నకిషోర్ గైడ్‌గా ఫుల్‌టైం రీసెర్చ్ స్కాలర్‌గా చేరారు. కొన్నిరోజుల తర్వాత మళ్లీ ఆర్థిక సమస్యలతో ఆగిపోవాల్సి వచ్చింది. అదృష్టవశాత్తూ 2016లో రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపికవటం కలిసొచ్చింది.

రోజూ యూనివర్సిటీకి వెళుతూ అక్కడి లైబ్రరీలో చదువుకుంటూ 2016 సెప్టెంబరులో ఏపీసెట్ అర్హత సాధించారు. దూరవిద్యలో మాస్టర్ డిగ్రీ ఎంహెచ్‌ఆర్‌ఎంను 2017లో పూర్తిశారు. అదే ఏడాది ఎంఫిల్ నుంచి పీహెచ్‌డీకి కన్వర్షన్ జరిగిందని షీల చెప్పారు. గతేడాది ఆఖరులో 'సర్వీస్ క్వాలిటీ ఇన్ హెల్త్‌కేర్ సెక్టార్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఆ థీసిస్‌కు గత జులై 4న పీహెచ్‌డీ లభించింది. యూనివర్సిటీ 40వ స్నాతకోత్సవంలో మంగళవారం డాక్టరేట్‌ను అందుకోనున్నారు. ప్రస్తుతం షీల స్థానిక వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కాలేజీలో కామర్స్ అధ్యాపకురాలిగా చేస్తున్నారు. ఆగిపోయిన చదువు ఇక్కడిదాకా వస్తుందనీ, డాక్టరేటు సాధిస్తానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే తన ఆశయంగా వివరించారు.

జీవనంలో ఆరోగ్యం చాలా ప్రధానం

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి



వర్చువల్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: మనిషి నిత్య జీవితంలో ఆరోగ్యానికి చాలా ప్రాముఖ్యత ఉందని, దీనిని మెరుగుపరిచే ఏ అవకాశాన్ని వదులుకోవద్దని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ బంగ్లా నుంచి అధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో కుగ్రామాలకు సైతం మంచి వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. గ్రామాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్యాన్ని మెరుగు పరుచుకునే విధానాలను సిబ్బంది గుర్తించాలన్నారు. ముఖ్యంగా అహ్లాదకరమైన వాతావరణంతో ఎన్నో రోగాలను నివారించవచ్చనే అంశాన్ని గ్రామస్తులకు వివరించాలన్నారు. జిల్లాలో 10 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న యువతకు ఎఎన్‌ఎంలు రక్త పరీక్షలు సక్రమంగా నిర్వహించే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. రక్తహీనత ఉన్న వారిని గుర్తించి ప్రాథమిక దశలోనే ఐరన్, ఫోలిక్ టాబ్లెట్స్‌తోపాటు పౌష్టికాహారం అందించాలని చెప్పారు. మాతృ మరణాలను ఉపేక్షించమన్నారు. నిర్లక్ష్యంతో ఒక్క ప్రాణం పోయినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. గర్భిణులకు పీహెచ్‌సీల్లోనే సులభమైన కాన్పు జరిపించే విధంగా వైద్యులు కృషి చేయాలని చెప్పారు. బాల్య వివాహాలు నేరమని, వీటిని అరికట్టడంతోపాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వివరించారు.

శేకూరులో రిటైర్డు ఉద్యోగి హత్య?



అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సుందరరావు

శేకూరు (చేబ్రోలు): మండలం శేకూరు గ్రామంలో అనుమానస్పద స్థితిలో ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో రిటైర్డు ఉద్యోగి హత్యకు గురైన ఘటన సోమవారం రాత్రి వెలుగు చూసింది. గ్రామానికి చెందిన ఉన్నం సుందరరావు (75) స్థానిక దళితవాడలో ఒంటరిగా సొంత భవనంలో నివిస్తున్నాడు. కుటుంబ సభ్యులు సుదూర ప్రాంతాల్లో ఉన్నారు. అయితే తరుచుగా తెనాలి వెళ్లి వస్తుండే సుందరరావు రెండు రోజుల క్రితమే హత్యకు గురైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు గొంతు, పొట్టపై కత్తి పొడిచిన గాయాలు ఉన్నట్లు గుర్తించారు. కుటుంబసభ్యులు బంధువులు ఎవరూ లేక పోవటంతో మృతి చెందిన విషయం వెలుగులోకి రావటానికి జాప్యం జరిగినట్లు అనుమానిస్తున్నారు. సుందరరావు హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఇతనికి ఎటువంటి వివాదాలు లేవని తెలుస్తోంది. చేబ్రోలు ఎస్‌ఐ కే ఆనంద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం బృందం ఆధారాలను సేకరిస్తోంది.

31న జిల్లా అథ్లెటిక్ జట్టు ఎంపిక

గుంటూరు వెస్ట్ (క్రీడలు): అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 31న స్థానిక బీఆర్ స్టేడియం ఉదయం 9 గంటలకు అండర్-14, 16, 18, 20, 23 బాల బాలికలు, యువతీ యువకుల విభాగంలో జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తామని అసోసియేషన్ కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను వచ్చే నెల 21 నుంచి 23 వరకు ఏలూరులో జరగనున్న రాష్ట్ర పోటీలకు పంపిస్తామన్నారు.

నేడు గ్లోబల్ స్పోర్ట్స్ అవార్డ్స్ ప్రదానం

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక చంద్రమౌళీ నగర్‌లోని నాథ్‌వెల్‌నెస్ వరల్డ్‌లో గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్, సహస్ర ఆర్థో అండ్ న్యూరీ సెంటర్ సంయుక్తాధ్వర్యంలో క్రీడాపురస్కారాలు అందజేస్తామని నిర్వాహకులు జీవీఎస్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 10 సంవత్సరాలనుంచి ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నామన్నారు. క్రీడలు, శిక్షణ, స్పోర్ట్స్ జర్నలిజంలో ఉత్తమ ప్రతిభకబరచిన వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

Walk-In-Interview

హోండా కార్ల షోరూమ్ నందు పనిచేయుటకు ఈ క్రిందివారు కావలెను.

- సేల్స్ ఎగ్జిక్యూటివ్స్
- సర్వీస్ మేనేజర్
- HR మేనేజర్
- సీనియర్ టెక్నీషియన్స్
- రిసెప్షనిస్ట్
- ఫైనల్ ఇన్‌స్పెక్టర్
- వాషింగ్ సూపర్‌వైజర్స్

అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.

ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో 29 & 30 ఆగస్టు 2023 ఉ.10 గం.ల నుండి సా. 6 గం.ల లోపు స్వయంగా సంప్రదించగలరు. లేదా ఈ మెయిల్ పంపగలరు.

Express Honda
(Authorised Dealer for Honda Cars)
Plot No. 556, Autonagar, Guntur.
Cell: 9000947144, 9100052974

డిసెంబరులో మాస్టర్స్ అథ్లెటిక్ పోటీలు

గుంటూరు వెస్ట్ (క్రీడలు) రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ పోటీలు డిసెంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహిస్తామని మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ లాల్‌వజీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు సంబంధించి తేదీలు, ఇతర వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇటీవల నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను తీర్మానంలో ఆమోదించామన్నారు. తమ సంఘాన్ని నేషనల్ మాస్టర్స్ అసోసియేషన్‌లోకి తీసుకున్నారని పేర్కొన్నారు. రానున్న కాలంలో మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్‌తో పాటు క్రీడాకారుల భవిష్యత్‌కు కృషి చేస్తామన్నారు.

తొమ్మిది మండలాల్లో వర్షం

కొరిటిపాడు (గుంటూరు): జిల్లాలోని పలు మండలాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు తొమ్మిది మండలాల్లో వర్షపాతం నమోదు కాగా... అత్యధికంగా గుంటూరు పశ్చిమలో 8.8 మిల్లీ మీటర్లు వర్షం పడగా, అత్యల్పంగా తుళ్లూరు మండలంలో 0.4 మి.మీ వర్షం పడింది. వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు తూర్పు 6, మంగళగిరి 4, తాడేపల్లి 3.4, ప్రత్తిపాడు 2, దుగ్గిరాల 1.8, తాడికొండ 1.2, పొన్నూరు మండలంలో 1 మి.మీ చొప్పున వర్షం పడింది. ఈ నెల 28వ తేదీ వరకు సాధారణ వర్షపాతం 148.8 మి.మీ పడాల్సి ఉండగా, ఇప్పటి వరకు 116.3 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఘనంగా జెడ్పీ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు



హెనీ క్రిస్టినాకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, కత్తెర సురేష్‌కుమార్

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సేవకు ప్రాధాన్యమిస్తూ నగరంలోని వృద్ధాశ్రమాలు, మానసిక వికలాంగుల ఆశ్రయాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పేదలకు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీ సమావేశ మందిరంలో జెడ్పీలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి యేసురత్నం, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, విభిన్న ప్రతిభావంతుల సంస్థ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, జెడ్పీ ఉపాధ్యక్షుడు బత్తుల అనూరాధ, శొంటిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొని హెనీ క్రిస్టినాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్‌తో కలిసి హెనీ క్రిస్టినా జన్మదిన కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా జెడ్పీ ప్రాంగణంలో మొక్క నాటారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ జట్టు ఇదే



పోటీలకు ఎంపికైన జట్టు (పురుషులు)తో కిషోర్‌బాబు, నరేష్

మంగళగిరి: కావలిలో సెప్టెంబరు ఎనిమిదవ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పురుష, మహిళా జట్లను ఎంపిక చేసినట్లు షూటింగ్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కిషోర్‌బాబు, సంయుక్త కార్యదర్శి కె.నరేష్, వీటీజేఎం ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల పీటీ రవిలు సోమవారం తెలిపారు. నగరంలోని వీటీజేఎం ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన పురుష, మహిళల జట్ల వివరాలను వెల్లడించారు. పురుషుల జట్టుకు కె.తేజ, ఎస్‌కే సమీర్, ఎం గోపాల్, బి.నాగేశ్వర రావు, కె.భాను, ఎం శివసాయి, బి.జగదీష్, ఎం .వెంకటసాయి, కె దుర్గా ప్రసాద్, పి.సతీష్, టి.తేజ, జె.నారాయణ, కె.రేవంత్, బి.చిట్టిబాబులు ఎంపికైనట్లు తెలిపారు. మహిళల జట్టుకు వి.తనుశ్రీ, బి.గుణప్రియ, చంద్రిక, దివ్య, పి.శారద, సీహెచ్ కృష్ణకుమారి, పి.నీలిమాదేవి, బి.బెస్సీ, కె.శ్రావణి, టి.త్రివేణి, ఈ.వెంకటలక్ష్మి, బి.జ్యోతి, బి.దేవి, కె రేష్మలు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీటీజేఎం ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల సెక్రటరీ వి.తాతారావు, ప్రిన్సిపాల్ జి. నాగేశ్వరరావు, డాన్‌బాస్కో స్కూల్ పీడీ కె పాల్‌రాజ్, బి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాయుద్ధనౌక గద్దరన్నకు నివాళి



గద్దర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నారాయణమూర్తి, విమలక్క, వై.కే

పాత గుంటూరు: బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం ప్రజా యుద్ధ నౌక గద్దరన్న విశేష కృషి చేశారని ప్రముఖ సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి అన్నారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గద్దరన్న సంస్మరణ సభ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గద్దర్ సంస్కరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, వి.సి. కె. జాతీయ అధ్యక్షులు, ఎం.పి. డాక్టర్ తిరుమా వళవన్, అరుణోదయ విమలక్క, ప్రజా కవి జయరాజ్, ప్రజా కళా మండలి కోటి, టీడీపీ నాయకుడు నక్కా ఆనందబాబు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ధూమ్ ధామ్ కళా నివాళులర్పించారు. సభకు ప్రముఖ న్యాయవాది వైకే అధ్యక్షత వహించారు. గద్దర్ పాడిన పాటలను గాయకులు ఆలపించారు. కార్యక్రమంలో ప్రజా గాయకులు పి.వి.రమణ, పల్లె నరసింహ, ఎస్ శరత్, పాటల వెంకన్న, కత్తి లెనిన, భీమాశంకర్, కొల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

భద్రత విషయమై పలు సూచనలు



ఈవీఎంలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్, ఫిరంగిపురం: రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సోమవారం స్థానిక డీఆర్వో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోడౌన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోడౌన్ల భద్రతలో రాజీ ఉండకూడదన్నారు. సీసీ కెమెరాలతోపాటు భద్రత కూడా నిత్యం పరిశీలిస్తూ ఉండాలని చెప్పారు. డీఆర్వో చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ రామిరెడ్డి, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం మండలంలోని రేపూడి గ్రామ శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం వీవీ ప్యాట్స్‌ను జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, డిప్యూటీ కలెక్టర్‌లు తనిఖీచేశారు. ఎన్నికలకు సంబంధించి హర్యానా నుంచి ఇటీవల వచ్చిన 5,180 వీవీ ప్యాట్స్‌ను సిబ్బంది మొబైల్‌లో కోడ్‌నెం స్కాన్ చేసి వాటి పూర్తి వివరాలు ఉన్నతాధికారులకు పంపుతున్నారు. వాటి పనితీరు, కోడ్‌లు సరిగ్గా ఉన్నాయా లేదా వంటి వివరాలు కలెక్టర్ వేణుగోపాలరెడ్డి పరిశీలించారు. ఈవీఎం భద్రత కోసం ఏర్పాటు చేసిన సిబ్బంది హాజరు పరిశీలించి వారికి తగిన సూచనలు అందజేశారు. సీసీ కెమెరాల పనితీరు గురించి సిబ్బందిని ప్రశ్నించారు. ఆయన వెంట ఆర్డీవో ప్రభాకరరెడ్డి, తహసీల్దార్ పద్మనాభుడు, ఈవోపీఆర్డీ నిర్మలా లక్ష్మి కుమారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస టెక్నికల్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08840

PARAMEDICAL

■ ప్రభుత్వ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు DMLT, Ophthalmic, Radiographic, Medical Imaging, Anesthesia, Cardiology, OT Technician, Dialysis, Optometry, ECG, Cathlab, Health Assistant, విద్యార్హత : ఇంటర్ ఎనీ గ్రూప్ స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పరమేశ్వరి కాలేజి ఆఫ్ పారామెడికల్ సైన్సెస్, ఒంగోలు. ✆ 72075 55666, 96408 24225

REAL ESTATE

■ శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లి ఖార్జునపురం కాలనీ & UDA అప్రూవ్ ప్లాట్స్ & జనచైతన్య వెంచర్‌లో ఉన్న ప్లాట్స్ అ/కొ. సెల్ : 9848986831

PLOT FOR SALE

■ గుంటూరు బస్టాండ్‌కి 1kmలో LP No.35/55 వెంకట్రావుపేటలో స్థలం తర్వాతే ఆర్టీసీ కాలనీ 30x40=133 గజాలు అమ్మబడును. దక్షిణం 30 అ॥రోడ్, రేటు 20,500/-. 94913 38165

WANTED LEASE/ RENT

■ స్కూల్ బిల్డింగ్ అద్దెకు కావలెను. గుంటూరు నగరంలో నగరంపాలెం, నల్లచెరువు, ఏ.టి.అగ్రహారం, పట్టాభిపురం ప్రాంతాలలో పాఠశాల నిర్వహణ కొరకు సరియైన బిల్డింగ్ లేదా 1ఎకరం స్థలం (Long Lease) వెంటనే కావలెను. 6305028254

SERVICES

■ మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగినా /10th, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికేట్స్ కరెక్షన్ పేరు మార్పిడికి గైడెన్స్, స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు ✆ 9849185616

BUSINESS OFFER

■ Sipra కంపెనీ ప్రొవైడ్ అన్ని రకముల బిజినెస్ ప్రొపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను. మంచి జీతం+కమీషన్. Cell: 9990752820.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520.

CHANGE OF NAME

■ I, SANA RAHEMATUNNISA (Old Name) D/o Mohammad Aleem Basha, D.No:16-5-206, 1/2 Balaji nagar, Old Guntur, Guntur-522001 have changed my name to MOHAMMAD SANA RAHEMATUNNISA (New name) is known as for purpose

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 9659057777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

MARRIAGE SERVICES

■ క్రిస్టియన్ మాల వరుడు కావలెను. 24Y, దామ సధాయ రెండవ సంబంధము వధువుకు హైదరాబాద్‌లో గవర్నమెంట్ (లేక) ప్రైవేటు జాబ్ కలిగిన వరుడు కావలెను. సంప్ర॥ 9100228505

WANTED

■ గుంటూరు, కార్తికేయ హోంకేర్ సర్వీసెస్ నందు ఇంటిపని, వంటపని, పేషంట్స్‌ను చూసుకొనుటకు అనుభవం గల M/F కావలెను. జీ:18K+ భోజనం 8367494367, 8985856731

■ సత్తెనపల్లి నందు ప్రముఖ బ్రిక్స్ కంపెనీలో వర్క్ చేయుటకు సీనియర్ గుమాస్తాలు మరియు హైదరాబాద్ & సత్తెనపల్లి తిరుగుటకు సీనియర్ కారు డ్రైవర్లు కావలెను 9440248483

■ అతిథి గృహ ఫుడ్స్ హరిహరమహల్ ప్రక్కన గుంటూరులో పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను. అర్హత: 10th/ఇంటర్, వయస్సు: 18-35సం॥, టైం: 8am-8pm, 9am-9pm, 10am-10pm, జీతం: 15,000/- సంప్ర॥ 9396971898

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్, పంప్ గర్ల్స్, మేనేజర్ కావలెను. P/T, F/T కలదు. Day/Knight డ్యూటీ కలవు. 9290408306, 7799689889

■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన క్యాషియర్లు కావలెను. సంప్ర॥ 9885376813

■ దుగ్గిరాల PACS వారి PMBJK మెడికల్ షాపు దుగ్గిరాలలో పని చేయుటకు బి.ఫార్మసి/డి.ఫార్మసి సర్టిఫికెట్‌తో పాటు అనుభవం గలవారు కావలెను. pacsduggirala12@gmail.com 8978276989

■ లక్ష్మీపురంలోని ప్రముఖ యాడ్ ఏజెన్సీ నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ కావలెను. ఫోటో షాప్, కోరల్‌డ్రా ఆపరేటింగ్ వచ్చి ఉండవలెను. ఆకర్షణీయమైనజీతం. సంప్ర 8886111340

■ జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు అసిస్టెంట్ సేల్స్ మేనేజర్స్, సీనియర్ అకౌంటెంట్స్, అకౌంటెంట్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ ఫ్లోర్ ఇన్చార్జ్, సర్వీస్ అడ్వైజర్స్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ కావలెను. ఇంటర్వ్యూ: సోమవారం నుంచి శుక్రవారం 96144 55555

■ సత్తెనపల్లి ఆఫీస్ నందు పనిచేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్ కావలెను. Qul: 10th, ఇంటర్, డిగ్రీ Basic కంప్యూటర్ నాలెడ్జ్. Ph: 7013894058

■ బాపట్ల ప్రముఖ షోరూం నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్-4, మెకానిక్స్-4, హెల్పర్స్-2, సర్వీస్ అడ్వైజర్స్-3, కంప్యూటర్ ఆపరేటర్-1 లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 92464 98115

■ నరసారావుపేట దగ్గర యలమందలో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. duty 8 గం. జీ 11000, ESI +PF, రూమ్ + భోజన సౌ॥ 73888 88787

■ హరేకృష్ణ హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/కావలెను. ఫ్రీ వసతి+భోజనం.జీ:18K. హైదరాబాద్ ఫోన్: 9640258899, విజయవాడ:9640648899

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 97030 13015 97034 67843 92904 02000

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని ఉచితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గుర్తుంచుకోగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank

MSME Sulabh : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

[illegible] ... రూ.1,85,53,822.48 ... 30.09.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అన ప్రాతిపదికన ... [illegible]

ఇ-వేలం తేది & సమయం: 30-09-2023, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, గుంటూరు చంద్రమౌళీనగర్ బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0002492 వారికి తేది: 28.09.2023, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్థి వివరములు:

ఆస్తి నెం-1: [illegible] ... 242.00 చ॥గజాల ... [illegible]

రిజర్వు ధర: రూ. 4,30,000/- ధరావత్తు సొమ్ము: రూ. 44,000/-

ఆస్తి నెం-2: గుంటూరు-522019, ... [illegible] ... 121.00 చ॥గజాల ... [illegible]

రిజర్వు ధర: రూ.5,47,000/- ధరావత్తు సొమ్ము: రూ. 55,000/-

ఆస్తి నెం-3: గుంటూరు-522017, ... [illegible]

రిజర్వు ధర: రూ. 14,81,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,49,000/-

ఆస్తి నెం-4: ... [illegible]

రిజర్వు ధర: రూ. 25,52,000/ ధరావత్తు సొమ్ము: రూ. 2,56,000/

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, చంద్రమౌళీనగర్ బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0863 2271904, 8331015716.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధర్మేశ్వర్ష, మొబైల్: 9948182222.

తేది: 25.08.2023, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్